# ఢిల్లీ పార్టీలను నమ్మి మోసపోవద్దు



అమ్మా నీ ఆశీర్వాదం నాకే ఓటు నాకే అంటూ
మహిళా ఓటరును అభ్యర్థిస్తున్న నాంపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి ఆనంద్‌కుమార్ గౌడ్



కార్వాన్ బీఆర్ఎస్ అభ్యర్థి మిత్ర కృష్ణకు ఆశీర్వాదం ఇస్తున్న మహిళలు



ఉప్పుగూడలో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహిస్తున్నచాంద్రాయణగుట్ట బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ముప్పిడి సీతారాంరెడ్డి గులాబీ దళం



నాయకులతో కలిసి ప్రచారం నిర్వహిస్తున్న కార్వాన్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మిత్రకృష్ణ తనయుడు అభిషేక్ మిత్ర



కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని మహిళలకు
కరపత్రం అందజేస్తున్న యాకుత్‌పుర బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సామ సుందర్‌రెడ్డి



మెహిదీపట్నంలో ప్రచారం నిర్వహిస్తున్న
నాంపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆనంద్‌కుమార్‌గౌడ్



లాండ్రీ షాపులో ఇస్త్రీ చేస్తూ ఓటర్లను కారు గుర్తుకు ఓటువేయాలని
అభ్యర్థిస్తున్న నాంపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి ఆనంద్‌కుమార్ గౌడ్



లంగర్‌హౌస్‌లో ప్రచారంలో పాల్గొన్న నాయకులతో కార్వాన్ బీఆర్ఎస్ అభ్యర్థి మిత్రకృష్ణ

## పెండింగ్ డీఏలను విడుదల చేయాలి

ఉద్యోగుల బిల్లులను మంజూరు చేయడంతో పాటు పెండింగ్ డీఏలను విడుదల చేయాలని ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావును శుక్రవారం టీఎన్జీవో కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్వర్, అసోసి యేట్ అధ్యక్షులు కస్తూరి వెంకటేశ్వర్లు,సత్యనారాయణ గౌడ్,హైదరాబాద్ జిల్లా శాఖ అధ్యక్షుడు ముజీబ్ హుస్సేనీ , కేంద్ర సంఘ ం నాయకులు పర్వతాలు, నాల్గవ తరగతి కేంద్ర సంఘం అధ్యక్షులు గడ్డం జ్ఞానేశ్వర్,లక్ష్మణ్ వినతి పత్రం అందజేశారు. వారు సానుకూలంగా



స్పందించారని టీఎన్జీవో కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్, హైదరాబాద్ జిల్లా శాఖ అధ్యక్షులు ముజీబ్ హుస్సేనీ అన్నారు. **- సుల్తాన్‌బజార్,నవంబర్ 17**



ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు ప్రశంసలు వస్తాయని రంగారెడ్డి రీజియన్ హైదరాబాద్-1 డిపో మేనేజర్ కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన కండక్టర్లు, టీం డ్రైవర్లకు రివార్డులు, ప్రశంసా పత్రాలు అందజేసి సన్మానించారు. **- సుల్తాన్‌బజార్, నవంబర్ 17**

## సిట్ కస్టడీకి ప్రశాంత్‌రెడ్డి

నాంపల్లి కోర్టులు, నవంబర్ 17 (నమస్తే తెలంగాణ) : టీఎస్‌పీఎస్సీ ప్రశ్నాపత్రాల లీకేజీ కేసులో 16వ నిందితుడు సాన ప్రశాంత్ అలియాన్ ప్రశాంత్‌రెడ్డిని ఒక్కరోజుకు సిట్ కస్టడీకి అప్పగించాలని జిల్లా కోర్టు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు విచారణ పూర్తిచేసిన అనంతరం 12వ అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు ఎదుట హాజరుపర్చాలని ప్రకటించింది. ఇటీవల మెజిస్ట్రేట్ కోర్టు కస్టడీ పిటీషన్‌ను తిరస్కరించడంతో అధికారులు జిల్లా కోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. శనివారం సాయంత్రం 4 గంటల వరకు పూర్తిస్థాయిలో సిట్ అధికారులు ప్రశాంత్‌ను విచారిస్తారు. కస్టడీ తర్వాత ప్రశాంత్ తరపున దాఖలైన బెయిల్ పిటీషన్‌పై వాదనలు కొనసాగనున్నాయి. ప్రశాంత్‌ను శుక్రవారం మెజిస్ట్రేట్ కోర్టు ఎదుట జైలు అధికారులు హాజరుపర్చారు.

## 600 మందికి అన్నదానం



దవాఖానలకు వచ్చే పేదలకు అన్నదానం చేయడం సంతోషంగా ఉందని టీఎన్జీవో హైదరాబాద్ జిల్లా శాఖ అధ్యక్షుడు, అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ ఎస్ఎం ముజీబ్ హుస్సేనీ అన్నారు. శుక్రవారం ట్రస్ట్ ఆధ్వర్యంలో మెహదీ నవాబ్ జంగ్ (ఎంఎన్‌జే) క్యాన్సర్ దవాఖాన ఆవరణలో 600 మంది పేద రోగి సహాయకులకు అన్నదానం సందర్భంగా పౌష్టికాహారం పంపిణీ చేశారు. **- సుల్తాన్‌బజార్, నవంబర్ 17**

## టోలిచౌకిలో కౌసర్ ప్రచారం



కార్వాన్ నియోజకవర్గం టోలిచౌకి, నానల్‌నగర్, లంగర్‌హౌస్ డివిజన్లలో ఎంఐఎం ఎమ్మెల్యే అభ్యర్థి మహ్మద్ కౌసర్ మొహినుద్దీన్ శుక్రవారం ఎన్నికల ప్రచారం ముమ్మరం చేశారు. ప్రచారంలో నానల్‌నగర్ కార్పొరేటర్ ఎండీ.నసీరుద్దీన్, ఎంఐఎం నాయకులు మహ్మద్ హరూన్ ఫర్హాన్, బద్రుద్దీన్, వజీ ఉజ్జమాసిద్ధిఖీ పాల్గొన్నారు. **- మెహిదీపట్నం, నవంబర్ 17**



కార్వాన్‌లో నుంచి తనను అత్యధిక మెజార్టీతో గెలుపించారని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఠాకూర్ అమర్‌సింగ్ అన్నారు. శుక్రవారం దుర్గానగర్, సాయి దుర్గ నగర్, వెంకటేశ్వర్‌నగర్ ప్రాంతాల్లో నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రజలు కమలం గుర్తుకు ఓటు వేసి గెలుపించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు గోవర్ధన్, యువరాజ్ సింగ్, లక్ష్మీనారాయణ, శివ యాదవ్ పాల్గొన్నారు. **- జియాగూడ, నవంబర్ 17**

## టీటీ చాంప్ త్రిశూల్



హైదరాబాద్, ఆట ప్రతినిధి : రాష్ట్ర స్థాయి అంతర్ జిల్లాల టేబుల్ టెన్నిస్ చాంపియన్‌షిప్‌లో త్రిశూల్ మెహ్రా విజేతగా నిలిచాడు. నాలుగు రోజుల పాటు జరిగిన టోర్నీలో గురువారం జరిగిన బాలుర అండర్-19 ఫైనల్లో త్రిశూల్ 4-2 తేడాతో తరుణ్ కేథార్‌నాథ్‌పై అద్భుత విజయం సాధించాడు. త్రిశూల్‌ను మెథడిస్ట్ కాలేజీ యాజమాన్యం ప్రత్యేకంగా అభినందించింది.